
శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో రావణ దహనం సందర్భంగా పూజల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్


బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో రావణ దహనం


కృష్ణకాంత్ పార్క్ వద్ద ..


మాజీ మంత్రి పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మైలార్‌దవ్‌పల్లి డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్


యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్క్ వద్ద ఉత్సవాల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య

# అంబరాన్నంటిన దసరా సంబురాలు


రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ కౌన్సిలర్ వెంకటేశ్


మాజీ మంత్రి సబితారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్

మణికొండ : శమీ వృక్షానికి పూజ చేసి విజయ దశమి వేడుకలను రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలో శనివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. గండిపేట, శంషాబాద్ , రాజేంద్రనగర్ మండలాల పరిధిలోని గ్రామాల్లో ఉత్సవాలు జరుపుకున్నారు.

నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్లు, వివిధ పార్టీల అధినాయకులను క్షేత్రస్థాయి నాయకులు వారి నివాసాలకు వెళ్లి దసరా పండగల శుభాకాంక్షలు తెలుపారు. మణికొండ మున్సిపాలిటీ నుంచి కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, తలారి మల్లేశ్, శ్రీరాములు, లక్ష్మీశ్రీ నేతృత్వంలో ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డిని మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, పార్టీ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ధన్‌రాజ్ ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా..

మైలార్‌దేవ్‌పల్లి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు దసరా ప్రతీకగా నిలుస్తుందని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి కార్తీక్‌రెడ్డి అన్నారు. డివిజన్ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేశ్ ఆధ్వర్యంలో వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సోమ శ్రీనివాస్‌గుప్తా, కొంపల్లి జగదీశ్, రాజు, అశోక్‌కుమార్, సందీప్‌గుప్తా, కిశోర్, రామకృష్ణ, రవి, ప్రవీణ్, సన్నీకుమార్, అనిల్, రాయుడు, సింహాద్రి, రిషి, కార్తీక్ పాల్గొన్నారు.

పల్లెచెరువు, మధుబన్ కాలనీల్లో దసరాను పురస్కరించుకొని బలరామాకృష్ణ భక్త భజన మండలి కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు చేశారు. పూజలకు కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

శంషాబాద్ రూరల్ : విజయదశమి సందర్భంగా శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ తన్వీరాజు, నాయకులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి సబితారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కార్తీక్‌రెడ్డిలను బీఆర్‌ఎస్ నాయకుడు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్ వేర్వేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో బీఆర్‌ఎస్ నాయకులు కొమ్మగోపాల్, జంగ్గారావు, మహేశ్ యాదవ్ ఉన్నారు.

బంజారాహిల్స్ : విజయ దశమి వేడుకలు బంజారాహిల్స్, వెంకటేశ్వర కాలనీ, జూబ్లీహిల్స్ డివిజన్ల పరిధిలో జరిగాయి. శ్రీనగర్ కాలనీలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఏర్పాటు చేసిన రావణ దహనం కార్యక్రమాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ప్రారంభించారు. కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, ఆలయ ఈవో శర్మ, భక్తులు పాల్గొన్నారు. రోడ్ నం.12లోని శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి ఆలయం ఆవరణలో రావణ దహనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, స్థానికులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో రావణ దహనం కార్యక్రమానికి ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఫిలింనగర్ 16 బస్తీల్లో దసరా వేడుకల సందర్భంగా ఆలయాల్లో శమీ పూజ నిర్వహించారు.

ఎర్రగడ్డ : బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో దసరా సంబురాలు అంబరాన్నంటాయి. సాయంత్రం బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో జరిగిన రావణ దహన కార్యక్రమాన్ని తిలకించటానికి వేలాదిగా తరలి వచ్చారు. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రావణ దహనాన్ని పురస్కరించుకుని సాయంత్రం 4 నుంచి రాత్రి 8 గంటల మధ్య టెర్మినల్‌కు ఆర్టీసీ బస్సుల రాకపోకలను నిలిపి వేశారు.

## విజయదశమి అందరికీ విజయాన్ని అందిస్తుంది

జూబ్లీహిల్స్ : విజయదశమి అందరికీ విజయాన్ని అందిస్తుందని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ పేర్కొన్నారు. రహ్మత్‌నగర్ ఔట్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన రావణదహన కార్యక్రమాన్ని కార్పొరేటర్ సీఎన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎస్పీఆర్ హిల్స్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలలో జమ్మి చెట్టుకు పూజ చేశారు.

వెంగళరావునగర్ : దసరా ఉత్సవాలు వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ ఆధ్వర్యంలో జరిగాయి. శనివారం రాత్రి వెంగళరావునగర్ డివిజన్ యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్క్ వద్ద కార్పొరేటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంత ఘనంగా ఏర్పాటు చేసిన కార్పొరేటర్‌ను ఎమ్మెల్యే మాగంటి ప్రశంసించారు. కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలి



విజయదుర్గమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని, విజయానికి ప్రతీకగా జరుపుకునేదే విజయదశమి అని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు. దసరాను పురస్కరించుకుని యూసుఫ్‌గూడలోని ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో యూసుఫ్‌గూడ కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్‌దాస్ పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్


బంజారాహిల్స్ రోడ్ నం.12లోని ఎన్‌బీటీ నగర్‌లో నిర్వహించిన దసరా వేడుకల్లో పాల్గొన్న మేయర్ గద్వాల్ విజయలక్ష్మి


ఖానాపూర్ గ్రామంలో సంబురాల్లో పాల్గొన్న స్థానికులు


మణికొండ గ్రామంలో రావణ దహనం
అనంతరం జమ్మిచెట్టుకు పూజలు చేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి


రహ్మత్‌నగర్ ఎస్‌పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో జమ్మి పూజ చేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి


జూబ్లీహిల్స్ డివిజన్ ఇందిరానగర్‌లో రావణ దహనం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన కార్పొరేటర్ విజయారెడ్డి


జనంతో కిటకిటలాడుతున్న బోరబండ చౌరస్తా



దసరా ఉత్సవాలు హిమాయత్ నగర్ డివిజన్‌లో అంబరాన్నంటాయి. శనివారం విజయదశమి, దేవీశరన్న రాత్రుల ముగింపు వేడుకల సందర్భంగా అమ్మవారి మండపాల వద్ద భక్తులు పూజలు చేశారు. నారాయణగూడలోని సాయిబాబా ఆలయంలో అమ్మవారికి మాజీ కార్పొరేటర్ జె.హేమలత యాదవ్ పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు జె.బాబు యాదవ్, నాయకులు శైలజ, సుధాకర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

- హిమాయత్ నగర్

## సాయిబాబా మృతి తీరని లోటు

హిమాయత్ నగర్,అక్టోబర్ 13 : ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా మృతి సమాజానికి తీరని లోటు అని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు విద్యాసాగర్, రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పార్థసారథి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తొంబైశాతం అంగ వైకల్యం కల్గిన సాయిబాబాపై ఏ నేరం రుజువు కాకుండానే ఒక దశాబ్దం పాటు కేంద్ర ప్రభుత్వం జైలులో పెట్టిందన్నారు. న్యాయం కోసం పోరాడటానికి అంకితమైన జీవితం ఆయనదని హింసను ధైర్యంగా ఎదుర్కొన్నారని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఖైరతాబాద్, అక్టోబర్ 13 : ఖైరతాబాద్ పీఎస్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బడా గణేశ్ లేన్‌లో ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి విగతజీవిగా పడి ఉన్నాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, అక్కడి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. పసుపు షర్టు, బూడిద రంగు షార్ట్ వేసుకొని, 65 ఏండ్ల వరకు ఉంటాడవచ్చని పోలీసులు తెలిపారు. యాచక వృత్తి చేసుకునే వ్యక్తి అయి ఉండవచ్చని కేసు నమోదు చేసుకున్నారు.

## స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలి

హిమాయత్‌నగర్ : పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయి నిధులను మంజూరు చేయాలని ఏఐఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఆదివారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజులందక పోవడంతో విద్యార్థులను ఆయా కాలేజీల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. హామీలు ఇచ్చి ప్రభుత్వం జాప్యం చేయడం తగదన్నారు. తక్షణమే స్పందించి బకాయి ఉన్న స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి


ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న మణికొండ మున్సిపాలిటీ నాయకులు


మధుబన్‌కాలనీలో జమ్మిపూజ చేస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి


మణికొండ ఎంప్లాయీస్ కాలనీలో శమీ పూజ చేస్తున్న కౌన్సిలర్ శైలజ


మణికొండలో దసరా ఉత్సవాల్లో ప్రజాప్రతినిధులు నాయకులు


రావణ దహనానికి సిద్ధమైన మణికొండ మున్సిపాలిటీ వాసులు

## చికిత్స పొందుతూ.. గుర్తు తెలియని వ్యక్తి మృతి

మైలార్‌దేవ్‌పల్లి, అక్టోబర్ 13 : చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 9వ తేదీన మైలార్‌దేవ్‌పల్లిలో ఓ వ్యక్తి కిందపడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. వివరాలు తెలుసుకునేందుకు స్థానికంగా వాకాబు చేసిన సమాచారం తెలియలేదు. సదరు వ్యక్తి ఈ నెల 10న సాయంత్రం మృతి చెందాడని వైద్యులు తెలిపారని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నామని, సంబంధీకులు ఉంటే పీఎస్ ఫోన్ నం. 94906 17459, 87125 67072లో సంప్రదించాలని కోరారు.


పల్లెచెరువు వద్ద రావణ దహన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి , తదితరులు

## శ్రీ వీరాంజనేయ పొదుపు సంఘం కార్యవర్గం ఎన్నిక



మైలార్‌దేవ్‌పల్లి : పొదుపుతోనే ఆర్థికంగా ఎదగవచ్చని మార్కండేయనగర్ శ్రీ వీరాంజనేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గద్దె యాదగిరి అన్నారు. ఆలయంలో పొదుపు సంఘం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు యాదగరి మాట్లాడుతూ.. 2022లో ఏర్పాటు చేసిన సంఘం రెండేండ్లుగా 275 మంది సభ్యులతో రూ.50 లక్షల టర్నవర్‌తో ముందుకు సాగుతుందన్నారు. నిత్య పూజలకు అయ్యే ఖర్చును సంఘం ద్వారా వచ్చే ఆదాయాన్ని దేవాలయాలకు ఖర్చు చేస్తామన్నారు.

### నూతన కమిటీ సభ్యులు..

అధ్యక్షుడిగా గద్దె యాదగిరి, ఉపాధ్యక్షులుగా గడ్డి సాదయ్య, కోట పవన్, ప్రధాన కార్యదర్శిగా బాస కృష్ణ, సహాయ కార్యదర్శిగా వర్కాల చందు, కోశాధికారిగా గంజి ధనుంజయ్, పాలకవర్గం సభ్యులుగా బాత్కు విజయ్, గంజి జగదీశ్, ఉడుత సూరి, రావుల నవీన్, మల్లేశ్ ఎన్నికయ్యారు.



అత్తాపూర్ డివిజన్ పరిధిలో శనివారం దసరా సందర్భంగా చారిత్రక చిన్న అనంతగిరి శివాలయం కేంద్రంగా ప్రణవ భక్త సమాజం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. అత్తాపూర్ పరిసర ప్రాంతాలకు చెందిన అన్నివర్గాల ప్రజలు కార్యక్రమాల్లో పాల్గొని సంబురాలు జరుపుకున్నారు.

- బండ్లగూడ

హిందువులంతా ఐక్యంగా ఉండాలని కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షుడు భరత్‌కుమార్ అన్నారు. అత్తాపూర్ చిన్న అనంతగిరి ఆలయంలో ప్రణవ భక్త సమాజం అధ్యక్షుడు మోండ్ర నర్సింహ ఆధ్వర్యంలో 83 అడుగుల ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించారు.

- మైలార్‌దేవ్‌పల్లి

